

ఏ.పి. కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా జగతా శ్రీనివాస్

విశాలాంధ్ర - చోడవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రటరీగా జగతా శ్రీనివాస్‌ను నియమించినట్లు కాంగ్రెస్ కమిటీ తెలియజేసింది. రెండవసారి ఈ పదవి బాధ్యతలను రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ అందజేసారని, ఆమెకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మళ్లీ తనకు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినందుకు శక్తివంచన లేకుండా కృషిచేసి పార్టీకి అంకితభావంతో పని చేస్తానని తెలియజేసారు. నాతోపాటు రాష్ట్ర బాధ్యతలలో కొత్తగా నియమితులైన మిత్రులందరికీ, అన్ని జిల్లాల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

దుకాణంలో అగ్నిప్రమాదం: 30 లక్షల ఆస్తి బుగ్గిపాలు

విశాలాంధ్ర - రావికమతం: మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం హార్డ్వేర్ దుకాణంలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో 30 లక్షల ఆస్తి బుగ్గి పాలు అయింది. గ్రామానికి చెందిన దాచేపల్లి రామారావు (నానాజీ)కి చెందిన దుకాణంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణంలో వెల్డింగ్ పనులు చేస్తున్న సమయంలో రేగిన నిప్పురవ్వలకు దుకాణంలోని పెయింట్లుకు నిప్పంటుకొని మంటలు చుట్టుముట్టాయని తెలిసింది. జోరున వర్షం కురు స్తున్నప్పటికీ దుకాణంలోని రెండు అంతస్తులలో పెయింట్లు, పీవీసీ పైపులు, తదితర వస్తువులకు నిప్పు అంటుకొని మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దుకాణంలో వెల్డింగ్ పని చేస్తున్న వెల్డర్ భయంతో పై అంతస్తులో చిక్కుకుపోగా పక్కనున్న బిల్డింగు నుంచి నిచ్చెన సహాయంతో ప్రమాదం జరిగిన భవనంలోకి ప్రవేశించి అతన్ని బయటకు తీసుకొచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక ఎస్సై ధనుంజయ నాయుడు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలంకు చేరు కున్నారు. అలాగే రావికమతం అగ్నిమాపకేంద్ర శకటం చేరుకొని మంటలను అదుపు చేయడంలో నిమగ్నమయ్యారు. మంటలు అదుపులోకి రాకపోవడంతో చోడవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. కొంత సమయానికి చోడవరం అగ్రిమాపక కేంద్ర శకటం కూడా సంఘటనా స్థలంకు చేరుకొని సుమారు రెండు గంటలకు పైగా రెండు కేంద్రాల సిబ్బంది కృషిచేసి మంటలను అదుపు చేశారు. రావికమతం అగ్నిమాపక కేంద్ర వాహనానికి చెందిన పైపులు పొడుగునా రంధ్రాలు ఉండడంతో ఎక్కువ నీరు వృధా అయ్యింది. దీనివలన మంటలు అదుపు చేయడం ఆలస్యమైంది. ఈ ప్రమాదం చుట్టుపక్కలకు వ్యాప్తి చెందకుండా, మంటలను అదుపు చేయడంలో, ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంలో రావికమతం పోలీస్ సిబ్బంది ఎస్సై ధనంజయనాడు చొరవ, కృషి, స్పందించిన వైనం పట్ల గ్రామస్తులు అభినందించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి, నలుగురికి గాయాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జాతీయ రహదారిపై జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, మరో నలుగురు తీవ్ర గాయాల పాలైనట్టు సీఐ అప్పన్న తెలిపారు. వినాయక చవితి రోజే ఇద్దరు మృతి చెందడంతో ఆయా కుటుంబాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. జాతీయ రహదారిపై మండలంలోని నామవరం జంక్షన్ వద్ద నక్కపల్లి నుంచి తుని వైపు వెళ్తున్న బొలెరో ముందు వెళ్తున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టి, వాహనం అదుపుతప్పి పాయకరావుపేట నుంచి గుంటపల్లి వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో గుంటపల్లికి చెందిన తరుణ్ కుమార్ స్వామి తీవ్ర గాయాల పాలై తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో నలుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. అలాగే ఒడ్డిమెట్ట నుంచి స్వగ్రామమైన రేఖవానిపాలెం మోటార్ సైకిల్ పై వెళ్తున్న కొల్లాపూర్ రమణ ను జాతీయ రహదారిపై పట్టణంలోని కనోస్సా స్కూల్ వద్ద లారీ వెనుక నుండి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రమణ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అప్పన్న తెలిపారు.

వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గొలుగొండ: తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప తమ ఇల్లు నుండి బయటకు రావద్దంటూ ఎస్ఐ పి.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులు నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, చెరువులు, రిజర్వాయర్లు నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని దీంతో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ముఖ్యంగా నదులు, రిజర్వాయర్లు, వాగులను చూసేందుకు ఎవరు వెళ్ళవద్దని ఆయన కోరారు. చెరువులు గండి కొట్టే ప్రమాదాలు ఉన్నాయని ఒకవేళ ఎవరైనా లోతట్టు ప్రాంతంలో ఉంటే ముందుగానే అక్కడ నుండి ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాల్లోకి వెళ్లాలని ఆయన తెలిపారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు చెరువులు వద్దకు వెళ్లొద్దన్నారు. ప్రవాహాలు ఎక్కువగా ఉన్నచోట నిమజ్జనాలు చేయకుండా ఉండాలన్నారు. బ్రిడ్జిలపై నుంచి నీరు ప్రవహించడం వల్ల బైకుల మీద వాహనాల మీద వెళ్లే వారు వాగుల్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు.

రాత్రి సమయాల్లో ప్రయాణికులు ఎవరు ప్రయాణాలు చేయవద్దని సూచించారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ అవార్డుకు ఎంపికైన తోట నగేష్

విశాలాంధ్ర - పాయకరావుపేట: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ అవార్డుకు జనసేన నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఢిల్లీలో గురుపూజోత్సవం నాడు ఆది లీలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు అవార్డును తోట నగేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా తోట నగేష్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆది లీల ఫౌండేషన్ డాక్టర్ సర్వేపల్లి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ అవార్డు పేరుతో ప్రతి ఏటా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి పలు రంగాలలో సేవా కార్యక్రమాలు చేసే వారిని ఒక్కొక్కరిని ఎంపిక చేసుకొని అవార్డులు పంపిణీ చేస్తారని తెలిపారు. తాండవ నదిపై ఆనకట్టలు, పరిశ్రమలు, బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు పూటలా నిర్వహణ, కోవిడ్ సమయంలో అన్నదానం, చక్కెర కర్మాగారాలు ప్రైవేటీకరణ నిలుపుదల, పశువులకు పశుగ్రాసం పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. వీటన్నిటిని గుర్తించిన ఫౌండేషన్ అవార్డుకు ఎంపిక చేసి, పంపిణీ చేసినట్లు తోట నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా తోట నగేష్‌ను పలువురు అభినందించారు.

చీడికాడ జనసేన మండల పార్టీ అధ్యక్షులు తొలగింపు

విశాలాంధ్ర - వి.మాడుగుల: చీడికాడ మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గంటల మూర్తిని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల ప్రకారం తొలగించడం జరిగిందని మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ తెలిపారు. శుక్రవారం మాడుగుల మండలం ఘట్ రోడ్డు జంక్షన్లో జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. జనసేన పార్టీకి సంబంధించి గంటల మూర్తి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నట్టు జిల్లా అధ్యక్షులుదృష్టికి రావడంతో అతనిని పదవి నుండి తొలగించడం జరిగిందన్నారు. త్వరలో చీడికాడ మండల జనసేన పార్టీ అధ్యక్షుడిని నియమిస్తామన్నారు. జనసేన పార్టీకి సంబంధించి ఎవరైనా వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గ(ట్రె)డ్డి శివాజీ, మండల ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, కె.కోటపాడు మండల ప్రధాన కార్యదర్శి కుంచా అంజిబాబు, యువజన అధ్యక్షులు పడాల చాణక్య, జనసేన కెవి.మూర్తి పాల్గొన్నారు.

ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన ఏపీఈపీడీసీఎల్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారనుందని ఐఎండీ వెల్లడించింది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొన్న నేపథ్యంలో ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను అప్రమత్తం చేసారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా సేవ లందించేందుకు అవసరమైన యంత్రాంగాన్ని, పరికరాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూపరెంటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సీఎండీ ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

విశాలాంధ్ర - రావికమతం: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా మరో ఇరువురికి కాళ్లు విరిగిపోయాయి. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మండలంలో మత్స్యవానిపాలెం సమీపంలో గల పొల్లున తూనికకాటా వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అర్జాపురం గ్రామానికి చెందిన అద్దిపల్లి రామరాజు, మచ్చా రాము నాయుడులు ద్విచక్ర వాహనంపై కొత్తకోట నుండి అర్జాపురం వెళుతుండగా అదే గ్రామానికి చెందిన కోసిరెడ్డి సువర్ణ రాజు ఎదురుగా వస్తూ ఒకరినొకరు బలంగా ఢీకొట్టుకున్నారు. అద్దిపల్లి రామరాజుకు బలమైన గాయాలు కాగా ఆయన వెనుక ఉన్న మచ్చా రామునాయుడు కాలు విరిగింది. అలాగే ఎదురుగా వస్తున్న చౌహన్ రాజు కాలు కూడా విరగడంతో స్థానికులు కొత్తకోట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల సహకారంతో ముగ్గురిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా అద్దిపల్లి రామరాజు పరిస్థితి విషమంగా ఉండడంతో అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందడంతో తిరిగి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చార్మింగ్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వితరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని బృందావనం కాలనీలో ఉన్న చార్మింగ్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయం అందించారు. 1100 కిలోల బియ్యం, 150 కేజీలు కరాచీ నూక, 250 పాల ప్యాకెట్లు, 250 బిస్కెట్ ప్యాకెట్లు, 50 కిలోల పంచదార వరద బాధితుల సహాయార్థం పంపిణీ కోసం ఆదివారం వ్యాన్ లో విజయవాడకి పంపించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి చంద్రమౌళి మాట్లాడుతూ వరద బాధితుల సహాయానికి సహకరించిన ఉపాధ్యా యులకు, విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశి, గోపి, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వినాయక చవితి సందర్భంగా ఎస్.రాయవరం, అడ్డరోడ్డు, దార్లపూడి, పెదగుమ్ములూరు, ధర్మవరం, గెడ్డ పాలెం తదితర గ్రామాల్లో వినాయక మండపాలలో వినాయకున్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వచ్చి వినాయకుడిని దర్శించుకున్నారు.

అచ్యుతాపురం: మండలంలోని అన్ని గ్రామాలలో వినాయకచవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో ఉన్న ముసలమ్మపాలెం గ్రామంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు, నాయుడుబాబు, వెంకునాయుడు, రాంబాబు, అర్జునరావు, కొండబాబు, సన్నిబాబు, రవణమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

11న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - చోడవరం: శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 11న చోడవరం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద గల బ్రాహ్మణ భవనంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు పుట్రేవు శ్యామ్ ప్రసాద్, వింజమూరి శంకర్‌లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ తో నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో అన్ని రకముల కంటి పరీక్షలు, శుక్లాలు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తీసుకురావాలన్నారు.

పంటల పరిశీలన

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో శనివారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు పంటలు వర్షం దాటికి దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరలు, పంటలు తీవ్రంగా

దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. అలాగే వరి పంటలు కొంతమేర నీట మునిగి పంట పొలాలు జలమయ్యాయి. ఆదివారం నీట మునిగిన పంటలను వేములవలస వ్యవసాయ అధికారి గౌష్ పరిశీలన చేశారు. అందులో భాగంగా పెద్దిపాలెంలో వరి పంట పరిశీలన, బంటుపల్లి కల్లాలులో కూరగాయలు తోటలను పరిశీలించారు. వర్షం తగ్గుముఖం పట్టాక పంటలు మెతక పట్టకుండా వ్యవసాయ మందులు పంపిణీ చేస్తామని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఏడాది

విశాలాంధ్ర -విశాఖపట్నం: 2023 సెప్టెంబర్ 9 న నారా చంద్రబాబు నాయుడును నాటి వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసిందని తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్ అన్నారు. 4 దశాబ్దాలుగా ప్రజలే జీవితంగా బతికే ఒక నాయకుడిని ఇదే రోజు (సెప్టెంబరు 9) అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టారన్నారు. నాడు ఇదే రోజు ప్రతిపక్షంలో ప్రజల కోసం పోరాడుతూ అయన బస్సులోనే బస చేశాడు. నేడు సిఎం హెూదాలో ప్రజల కోసం తపిస్తూ వరదల్లో ఉన్న వారిని ఆదుకోవడం కోసం నేడు కూడా బస్సులోనే ఉంటున్నారని ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉంది అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

ఎడతెరిపిలేని వర్షం

విశాలాంధ్ర - యస్.రాయవరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మండలంలోని ఎడతెరిపిలేని వర్షం కురిసింది. శనివారం అర్ధరాత్రి ప్రారంభమైన వర్షం ఆదివారం కూడా వర్షం పడుతూనే ఉంది. దీంతో ఎక్కడ కక్కడ మురికి కాలువలు రోడ్లపై వర్షం నీరు ప్రవహించింది. వర్షాలు ప్రభావంతో వరహానది పరివాహక ప్రాంతాలైన సోముదేవుపల్లి, పెనుగొల్లు, ధర్మవరం తదితర గ్రామాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వరాహ నదిలో గాని వరదగాన్ని వస్తే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో అధికారులను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

వరద బాధితులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: విజయవాడలో ఇటీవల వచ్చిన వరద వలన నష్టపోయిన బాధితులకు చీరలు దుప్పట్లో పంపిణీ చేశారు. రాష్ట్రహోంమంత్రి అనిత సూచనతో గుడివాడ గ్రామానికి చెందిన పలువురు సుమారు 2000 మందికి రాజరాజేశ్వరి నగర్‌లో మాజీ శాసనమండలి విప్ మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజు, డాక్టర్ ప్రవీణ్ రాజు, పి.గణపతిరాజు, కె.సురేష్ రాజు, డి. రాజు, పి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోర్టులో వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర - కసింకోట: అనకాపల్లి న్యాయస్థానంలో గల బార్ అసోసియేషన్‌లో వినాయక చవితి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత జోగారావు దంపతులు, కడిమిసెట్టి లక్ష్మి దంపతులు స్వామివారికి నైవేద్యం ఏర్పాటు చేశారు. విరికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంజెవిఎన్ కుమార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బి.దుర్గారావు, స్పోర్ట్స్ సెక్రటరీ పిఏ.మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గేదెల రామచంద్రరావు, డి.మల్లేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు సూరా శ్రీనివాస్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం: కాలువపై రంధ్రాలు...?

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరంలో ప్రజలు నిత్యం తిరిగే ప్రదేశంలో కాలువపై సిమెంట్ పలకలకు రంధ్రాలు ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బజార్ సెంటర్ ఆంజనేయస్వామి గుడి వద్ద పంచాయతీ వారు గతంలోని కాలువ నిర్మాణం చేసే సమయంలో సిమెంట్ పలకలు వేశారు. రంధ్రాలను పెట్టడం జరిగింది. ఆ రంధ్రాలవల్ల ఆ మార్గంలో వెళ్లే సమయంలో చూసుకోకుండా ఆదమరిస్తే కొందరు పడిపోయిన సంఘటన జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు. స్థానికులు ఈ సమస్యపై పంచాయతీకి చెప్పిన పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ పలకలపై శాశ్వత పరిష్కారం చూపించాలని పలువురు కోరుతున్నారు.

శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానానికి రూ.లక్ష విరాళం



విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో నిర్వహించెడి మహా అన్న సమారాధనకు సరిపల్లి అర్ధనారీశ్వరరావు దంపతులు ఆదివారం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో నిర్వహించెడి 133వ గణపతి నవరాత్రులు సందర్భంగా రెండవరోజు అయిన ఆదివారం చందన అలంకారంలో స్వామి దర్శనమిచ్చారు. నవరాత్రులు సందర్భంగా రెండవరోజు ఋషిపంచమి సందర్భంగా కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, వశిష్ట, జమదగ్ని... స్వరూపాల్లో ఏడుగురు వృద్ధ దంపతులకు ఋషి పంచమి పూజలు ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రులు సందర్భంగా ప్రతీ రోజూ లక్ష్మీ గణపతి హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్, శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు పుట్రేవు శ్యామ్ ప్రసాద్ తెలియజేసారు. ఎస్.ఎల్.జి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల్లో ప్రతీ రోజూ భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే శాశ్వత అన్నదానము పథకంకు ఒక లక్ష రూపాయలు చెక్కును ఆలయ చైర్మన్ శ్యామ్ ప్రసాద్ కు అందజేసారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణకు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా ఉండాలనే ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి అన్నారు. ఆదివారం బ్రాండిక్స్ సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 600 మంది హాజరు కాగా 360 మందికి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 247 మందికి ఉచితంగా కంటి అద్దాలను అందించి, 107 మందికి మందులను అందజేశారు. వీరిలో 38 మందికి కేట్రాక్ట్ సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి మజ్జిగ , ఫలహారాలు అందించినట్లు తెలిపారు.

ఉత్తమ యోగా గురువు పుల్లేటి సతీష్

విశాలాంధ్ర - చోడవరం: గడిచిన 20 సంవత్సరాలుగా యోగ విద్యను నిరతర వ్యాప్తి చేస్తున్న గురువు పుల్లేటి సతీష్‌కు కర్ణాటకలోని బెంగళూరు శివ జ్యోతి యోగ కేంద్రం వారు ఈ ఏడాది ఉత్తమ యోగా గురువు అవార్డును అందజేసారు. పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఈ మేరకు ఆదివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు సతీష్ మాట్లాడుతూ చోడవరం, అనకాపల్లి జిల్లా పరిసర ప్రాంతంలో 20 సంవత్సరాల నుండి అందరినీ ఆరోగ్యంగా ఆనందంగా ఉంచాలని లక్ష్యంతో, యోగ శిక్షణ శిబిరాలు నిర్వహి స్తున్నామని యోగ గురువు సతీష్ తెలిపారు. అవార్డు గ్రహీత సతీష్‌ను యోగ శిక్షణ కేంద్రం చైర్మన్ వసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ, ఓరుగంటి రాంబాబు, ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, యోగ టీచర్స్ బోగవిల్లి గణేష్, కొట్టాపు హరి, కిరణ్ రెడ్డి, అప్పారావు, రాయి సూర్యనారాయణ, యోగా కేంద్ర సభ్యులు ప్రముఖులు అభినందించారు.